

# " అమృతవేళ "



## " అమృతవేళ మహత్యము గురించి బాప్‌దాదా మహావాక్యాలు, శిక్షణలు "

**1.1 విశ్వం ఎదుట ఉదాహరణమూర్తిగా అయ్యేందుకు ఆధారం :-**

సహజయోగి స్థితిని తయారు చేసుకునే యుక్తి ఏది? అమృతవేళ మహత్యమును తెలుసుకోండి. అమృతవేళలో యోగ స్థితి శక్తిశాలిగా అయ్యిందంటే, ఆ స్థితి రోజంతటి దినచర్యలో సహాయము చేస్తుంది. అమృతవేళలో స్థితిని శక్తిశాలిగా చేసుకుంటే కఠినాతి కఠినమైన కార్యము కూడా సహజమనిపిస్తుంది. ఆ రోజంతా మహానతను అనుభవము చేస్తారు. అమృతవేళ యోగంను మిస్ చేయుట అనగా సంగమయుగములోని విశేష ప్రాప్తులకు మహత్వమును ఇవ్వకపోవటం. బ్రాహ్మణ కులపు ఈ మర్యాదను పాలన చేస్తూ నడుస్తే, విశ్వము ఎదుట ఉదాహరణమూర్తిగా అవుతారు.

**1.2 సర్వ శక్తులకు, సర్వ ప్రాప్తులకు ఆధారము :-**

అమృతవేళలో పవర్ హౌస్ నుండి ఏ ఫుల్ పవర్ ప్రాప్తి చేసుకుంటారో, అదే పెద్ద ఇంజక్షన్. అమృతవేళ తండ్రితో సంబంధం జోడించినట్లయితే రోజంతా మాయ నుండి సురక్షితంగా ఉంటారు. ఇప్పుడు ఈ ఇంజక్షన్ లోపంగా ఉంది(బలహీనంగా ఉంది). బాబాతో కనెక్షన్(సంబంధము) బాగా దృఢంగా ఉండాలి. కేవలం లేచి కూర్చున్నామంటే కూర్చున్నామని కాదు. అది కేవలం నియమాన్ని పాలన చేసినట్లవుతుంది. కాని కనెక్షన్ బాగుందా? అనగా బాబా నుండి ప్రాప్తులు అనుభమవుతున్నాయా? ఇంజక్షన్ చేయించుకున్నారు కానీ శక్తి అనుభవం కాకుంటే ఇంజక్షన్ పూర్తిగా పని చేయలేదని భావిస్తారు కదా. అదే విధంగా అమృతవేళలో కనెక్షన్ అనగా సర్వ శక్తులు మరియు ప్రాప్తులు అనుభవమగుట. ఇది అత్యంత పెద్ద ఇంజక్షన్.

**1.3 ఆది సమయము మంచిగా లేకుంటే మధ్య కాలము, అంతిమ కాలము కూడా బాగుండవు :-**

అ.) మొదట ఆది కాలమైన అమృతవేళ బాగుందా? అని చెక్ చేసుకోండి. ఆది కాలము సరిగ్గా లేకుంటే మధ్య కాలము, అంతిమ కాలము కూడా మంచిగా ఉండవు. ఆదికాలములో అనుభవము చేయు అభ్యాసము లేకుంటే సృష్టి ఆదిలో అనగా ఆదికాలములో సర్వ సుఖాలను

అనుభవము చెయ్యలేరు. ఇది రోజంతటికి ఆది కాలము, ఈ ఆదికాలమును వదిలి కొంత సమయము గడిచిన తర్వాత మేలుకుంటే లేక కూర్చున్నారంటే కనెక్షన్ జోడించినారంటే ఇక్కడ ఎంత ఆలస్యమైతారో అక్కడ( సత్యయుగములో) అంత లేట్ అవుతారు. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలను కలుసుకొను అప్పాయింట్‌మెంట్ సమయములో మొదటి ఛాన్స్ పిల్లలది. తర్వాత భక్తుల సమయము. ఒకవేళ భక్తుల సమయములో సంబంధము జోడించినా, పిల్లల వలె వరదానాలు పొందలేరు. అందువలన ఈ సమయానికి (సంగమ సమయము) ఆ సమయానికి(సత్యయుగ సమయము) సంబంధముంది. కనుక అమృతవేళలోనే మేము ఆదికాలములో వచ్చేవారమా లేక కొన్ని జన్మల తర్వాత వచ్చేవారమా? అని చెక్ చేసుకోండి. ఇక్కడ గంటలైతే అక్కడ జన్మలు. ఇక్కడ ఎన్ని గంటలు తక్కువైతే అక్కడ అన్ని జన్మలు తగ్గిపోతాయి.

### 1.4. అమృతవేళను మంచిగా చేసుకుంటే రోజంతా అన్నీ మంచిగా అయిపోతాయి

ఎలాగైతే అమృతము త్రాగితే అమరులైపోతారో అలా అమృతవేళ సఫలం చేసుకొనుట ద్వారా అమరభవ అను వరదానం లభిస్తుంది. ఇక ఆ రోజంతా ఏ విఘ్నాలు వచ్చినా వాడిపోరు(భయపడరు). అమృతవేళను మంచిగా చేసుకుంటే అన్నీ మంచిగా అయిపోతాయి. సదా హర్షితంగా ఉండుటలో, సదా శక్తిశాలిగా అవ్వడంలో అమరంగా ఉంటారు అనగా సదా హర్షితంగా, శక్తిశాలిగా ఉంటారు.

### 1.5. అమర భవ అను వరదానము లభించే వేళ, అమరంగా అయ్యే వేళ

అమృతవేళ సమయం అమృతం పొందే సమయం అని అంటారు. దీని ద్వారా అమరభవ అను వరదానం లభిస్తుంది. అమృతవేళలో లభించే అమరభవ అను వరదానం తీసుకోకుంటే తర్వాత చాలా శ్రమ చేయాల్సి ఉంటుంది. శ్రమయే కాక ఖర్చు కూడా ఉంటుంది. 'అమరభవ' వరదానం ద్వారా శ్రమ మరియు ఖర్చు రెండిటి నుండి విడుదలైపోతారు. అమృతవేళ అనగా అమృతం ద్వారా అమరంగా అయ్యే వేళ.

### 1.6. ఏ విషయమునైనా సంతోషంగా దాటుటకు ఆధారం

ఉదయం లేస్తూనే మీ ఫరిస్తా స్వరూప స్మృతిలో ఉండండి. సంతోషంగా నాట్యం చేస్తూ ఉండండి. అప్పుడు ఏ విషయం(సమస్య) ఎదురుగా వచ్చినా సంతోషంగా దాటిపోగలరు.

### 1.7. మనసు కోరిన ఫలమును పొందుటకు సాటిలేని వేళ, ప్రభువు పాలన చేయు అత్యంత శ్రేష్ఠమైన (పరమ) వేళ

అమృతవేళ విశేషంగా ప్రభువు పాలనను పొందు వేళ. అమృతవేళ విశేషంగా పరమాత్మను కలుసుకునే వేళ. పరమాత్మతో ఆత్మిక సంభాషణ చేయు వేళ. అమృతవేళ భోళాభండారి యొక్క

వరదానాల ఖజానాల ద్వారా సహజంగా వరదానాలు ప్రాప్తి అయ్యే వేళ. మనసు కోరిన(మన్-ఇచ్ఛిత్) ఫలం పొందే వేళ అను మహిమ అమృతవేళకే ఉంది. శ్రమ లేకుండా తెరచి ఉన్న ఖజానాలు ప్రాప్తి చేసుకునే వేళ. ఇటువంటి మనోహరమైన సమయము గురించి అనుభవముతో తెలుసుకున్నారు కదా. ఈ శ్రేష్ఠ ప్రాప్తుల గురించి అనుభవజ్ఞులకు మాత్రమే తెలుసు. కనుక బాప్‌దాదా ఆత్మిక గులాబి పుష్పాలందరినీ చూచి హర్షితమౌచున్నారు. బాప్‌దాదా కూడా "వాహ్! నా ఆత్మిక గులాబీలారా !!! " అని అంటున్నారు. మీరు వాహ్! వాహ్! అను పాట పాడ్తారు. బాప్‌దాదా కూడా ఈ పాటే పాడుతున్నారు.

### 1.8 రోజంతటి దినచర్య – అమృతవేళ చేయు సంకల్పము పై ఆధారపడి ఉంటుంది

శుభ చింతన కొరకు ఎన్ని అనంతమైన ఖజానాలు లభించాయో తెలుసు కదా? తరగని ఖజానాలు కదా? "శుభచింతన అనగా సమర్థ సంకల్పం." ఎలాగైతే రాత్రి మరియు పగలు కలిసి ఉండవో అలా సమర్థము మరియు వ్యర్థము రెండూ కలిసి ఉండవు. అమృతవేళ లేస్తూనే, కనులు తెరుస్తూనే ఏ శుభ సంకల్పం చేయాలో లేక ఏ చింతన చేయాలో కూడా తండ్రి వినిపించారు. అమృతవేళలో శక్తిశాలి అయిన తండ్రితో స్నేహ సహిత శుభ సంకల్పం చేస్తారో దాని ప్రభావం మొత్తం రోజు పై పడ్తుంది. ఎందుకంటే అమృతవేళ ఆది సమయం, సతోప్రధానమైన సమయం. తండ్రి ద్వారా పిల్లలకు విశేష వరదానాలు లేక విశేష సహయోగము లభించే సమయం. అందువలన అమృతవేళలోని మొదటి సంకల్పం ఆధారము పై మొత్తం రోజంతటి దినచర్య ఆధారపడి ఉంటుంది. బ్రహ్మ సంకల్పం ద్వారా సృష్టిని రచించారనే గాయనముంది కదా. సంకల్పానికి ఇంతటి మహత్యం చూపించారు. బ్రహ్మ ఆది సమయంలో రచనను రచిస్తారు. అలాగే బ్రాహ్మణులైన మీరు ఆదికాలము అనగా అమృతవేళలో ఎటువంటి సంకల్పాలు చేస్తారో, అలాగే మొత్తం రోజంతటి దినచర్య రూపి సృష్టి ఆటోమేటిక్‌గా జరుగుతూ ఉంటుంది.

### 1.9 అమృతవేళకు ఎంత మహత్యమునిస్తారో అంత మహోన్నతంగా అవుతారు

పిల్లలు చాలా శ్రమ చేస్తున్నారని కూడా బాబాకు తెలుసు. త్యాగము కూడా చేశారు, చాలా సహిస్తున్నారు కూడా. కాని ఎవరి పై స్నేహముంటుందో, ప్రేమ ఉంటుందో వారిలోని చిన్న బలహీనతను కూడా చూడలేరు. సదా శ్రేష్ఠంగా తయారు చేయాలనే శుభ భావన ఉంటుంది. అందువలన ఇవన్నీ చూస్తున్నా, వింటున్నా పిల్లలను సంపన్నంగా చేయుటకు సూచనలిస్తున్నారు. బాప్‌దాదా సదా పిల్లల జతలో ప్రతి అడుగులో సహయోగిగా ఉన్నారు. చివరి వరకు కూడా ఉంటారు. బాబాకు ఎవరి పట్ల కూడా ఘృణ ఉండదు. సదా అపకారుల పట్ల కూడా శుభచింతకులుగా ఉంటారు. అందువలన సదా బాబా నుండి సహయోగం తీసుకొని నడుస్తూ పోండి. అమృతవేళ మహత్యాన్ని తెలుసుకొని తండ్రి ద్వారా వరదానాలు తీసుకుంటూ ఉండండి. ప్రతి పుత్రునికి సర్వ స్వరూపాలతో, సర్వ సంబంధాలతో బాప్‌దాదా చెయ్యి (సహాయము) మరియు తోడు సదా

ఉంటుంది. ఇప్పుడు డ్రామానుసారము సమయం లభించింది. ఇది మీ అదృష్టమని భావించి సమయపు లాభము తీసుకోండి. వినాశ గడియారపు ముల్లు మీరే. మీరు సంపన్నమగుటే సమయం సంపన్నంగా అవ్వడం. అందువలన సదా స్వచింతకులుగా, స్వదర్శన చక్రధారులుగా కండి. అమృతవేళ వరదానాల సమయం. అమృతవేళకు ఎంత మహత్యమునిస్తారో అంత మహోన్నతంగా అవుతారు.

### 1.10 విజయులుగా అయ్యే సాధనం

ఎవరైతే సదా స్నేహంలో ఉండే స్నేహీ ఆత్మలుగా ఉంటారో అటువంటి స్నేహీ ఆత్మలకు బాప్‌దాదా కూడా రిటర్న్ ఇస్తారు. అయితే ఏ సమయంలో ఇస్తారు? విశేషంగా అమృతవేళలో. అమృతవేళలో సహజంగా వరదానం లభిస్తుంది. నిజానికి రోజంతా రిటర్న్ పొందుటకు అధికారముంది. అయినా ఇది ముఖ్యమైన సమయం. ఉదాహరణానికి ఒక్కొక్క వస్తువు ఒక్కొక్క సమయంలో చౌకగా లభిస్తుంది కదా, సీజన్ ఉంటుంది కదా అలాగే అమృతవేళ విశేష సీజన్. అందువలన సహజంగా ప్రాప్తిస్తుంది. టీచర్లందరూ నిర్విఘ్నులుగా ఉన్నారు కదా. యోగమనే కోటను గట్టిగా చేసుకోండి. ఎక్కడైనా ఏదైనా విఘ్నం వస్తే అంతర రాష్ట్రీయ యోగం పెట్టుకుంటున్నారో అలా ప్రతి మాసము సంగఠిత రూపములో నలువైపులా విశేష సమయంలో ఒకేసారి యోగ కార్యక్రమాలు పెట్టుకోండి. పూర్తి జోనంతా యోగదానమివ్వండి. దీని ద్వారా యోగ కోట గట్టి పడ్తుంది. ఏ తీగ కూడా తెగిపోదు. సేవ ఎంతగా పెరుగుతూ ఉంటుందో అంతగా మాయ కూడా తనవారిగా చేసుకొనుటకు ప్రయత్నిస్తుంది. ఏదైనా పని ప్రారంభించునపుడు శుద్ధి చేయు విధులు చేస్తారు కదా. ఇక్కడ సర్వ శ్రేష్ఠ ఆత్మల ఒకే శుద్ధ సంకల్పము విజయులుగా చేస్తుంది. ఇదే శుద్ధి ద్వారా విధి. నలువైపులా ఒకేసారి కోటను గట్టిగా చేసుకుంటే విజయులుగా అయిపోతారు.

### 1.11 సంగమయుగమంతా అమృతవేళయే

సంగమయుగములోని అన్ని ఘడియలూ గుడ్‌మార్నింగే. ఎందుకంటే సంగమయుగమంతా అమృతవేళయే. చక్రం యొక్క లెక్కతో సంగమయుగము అమృతవేళ అయింది కదా! కనుక సంగమయుగము ప్రతి సమయమూ శుభోదయమే. బాప్‌దాదా కూడా శుభోదయములోనే వస్తారు. వెళ్లేది కూడా శుభోదయములోనే. ఎందుకంటే బాప్‌దాదా వచ్చినపుడు రాత్రి నుండి అమృతవేళగా అయిపోయింది. కనుక వచ్చేది అమృతవేళలో, వెళ్లిపోయేటప్పుడు పగలు వస్తుంది. కాని వారు ఉండేది అమృతవేళలోనే (సంగమయుగములో) పగలు (సత్యయుగము) రాగానే వెళ్లిపోతారు. మీరు ఉదయం అనగా సత్యయుగమనే పగలు అనగా బ్రహ్మకు పగలులో రాజ్యపాలన చేస్తారు. తండ్రి అతీతమైపోతారు కదా. కనుక పాత ప్రపంచము లెక్కతో ఇప్పుడు గుడ్‌మార్నింగ్ చెప్తారు కాని చక్రము లెక్కతో సదా శుభోదయమే. సదా శుభమే జరుగుతుంది, సదా శుభంగానే ఉంటారు. కనుక అందరికీ కలియుగం లెక్కతో శుభోదయము, సంగమయుగము లెక్కతో కూడా

శుభోదయమే. కనుక డబల్ గుడ్‌మార్నింగ్.

**1.11(ఆ)** ఈ సంగమ యుగము అమృతవేళ. పూర్తి సంగమ యుగమంతా అమృతవేళ అయినందున ఈ సమయం సదా కాలానికి చాలా మహాన్‌గా మహిమ చేయబడుతుంది. కనుక సంగమ యుగమంతా అమృతవేళయే అనగా డైమండ్ మార్నింగ్. తండ్రి సదా పిల్లల జతలో ఉంటారు, పిల్లలు తండ్రి జతలో ఉంటారు. అందువలన ఇది అనంతమైన డైమండ్ మార్నింగ్. బాప్‌దాదా సదా చెప్తూనే ఉంటారు. కాని వ్యక్త రూపంలో, వ్యక్త దేశ లెక్కతో సదా ఈ రోజు కూడా పిల్లలందరి జతలో ఉండు శుభోదయం అనండి, గుడ్‌మార్నింగ్ అనండి, డైమండ్ మార్నింగ్ అనండి, ఏమైనా అనండి ఆ ఉదయాన్ని బాప్‌దాదా పిల్లలందరికీ ఇస్తూ ఉన్నారు. స్వయం మీరు కూడా డైమండే, ఉదయం కూడా డైమండ్ మార్నింగే.

### 1.12 అమృతవేళలో లభించు లాటరీ – ఇప్పుడు లేకుంటే మరెప్పుడూ లేదు

అందరూ అమృతవేళను అనుభవం చేస్తున్నారా? ఒకవేళ ఎవరికైనా ఇంట్లో కూర్చొని ఉండగానే లాటరీ లభిస్తే దానిని వదిలేశారనుకోండి, వారినేమంటారు? ఇక్కడ కూడా ఇంట్లో కూర్చొని ఉండగానే లాటరీ లభించింది. ఇప్పుడే ఈ లాటరీని తీసుకోకుంటే తర్వాత ఈ రోజులు కూడా గుర్తొస్తాయి. ఇవి ప్రాప్తులు లభించే రోజులు. కొంత సమయము తర్వాత ఇవే పశ్చాత్తాపపడే రోజులుగా అయిపోతాయి. కనుక ఎంత కావాలంటే అంత ఇప్పుడే తీసుకోండి. వేగాన్ని పెంచండి. సదా గుర్తుంచుకోండి - "ఇప్పుడు లేకుంటే మరెప్పుడూ లేదు, ఈ రోజు కూడా కాదు ఇప్పుడే " - ఇటువంటి వారిని తీవ్రపురుషార్థులు అని అంటారు.

## అమృతవేళలో బాప్‌దాదా పాత్ర, పిల్లల కర్తవ్యము

### 2.1 అమృతవేళను బాప్‌దాదా విశేషంగా బ్రాహ్మణ పిల్లల కొరకే కేటాయించారు

**అ)** తండ్రికి ప్రతి పుత్రుడూ చాలా ప్రియమైనవారు. అందరూ శ్రేష్ఠాతి శ్రేష్ఠమైనవారే. పేదలు గాని, ధనవంతులు గాని, చదువుకున్నవారు గాని, చదువురానివారు గాని - అందరూ ఒకరికంటే మరొకరు అధిక ప్రియమైనవారు. తండ్రికి పిల్లలందరూ విశేష ఆత్మలే. అందరిలో ఏ విశేషత ఉంది? తండ్రిని తెలుసుకోవడమే పెద్ద విశేషత. ఎవరినైతే గొప్ప-గొప్ప ఋషులు, మునులు, తెలుసుకోలేకపోయారో వారిని మీరు తెలుసుకున్నారు, పొందుకున్నారు. కనుక ఇటువంటి విశేష ఆత్మలకు ప్రతిరోజూ ప్రియమైన స్మృతులనిస్తారు. ప్రతి రోజూ మిలనము చేస్తారు. అమృతవేళ సమయం విశేషంగా పిల్లల కొరకే. భక్తుల లైను వెనుక ఉంటుంది. పిల్లల లైను ముందుంటుంది. ఎవరైతే విశేష ఆత్మలుగా ఉంటారో అటువంటి ఆత్మలను కలుసుకునే సమయము కూడా విశేషంగానే ఉంటుంది కదా! కనుక సదా స్వయాన్ని ఇటువంటి విశేష ఆత్మగా భావించి సదా సంతోషంగా

ఎగురుతూ ఉండండి.

ఆ) తండ్రి పిల్లలందరికి నంబర్‌వన్ హృదయపూర్వకమైన ప్రేమ అమృతవేళ నుండి ఇస్తారు. అందువలన అమృతవేళను విశేషంగా పిల్లల కొరకే కేటాయించారు. ఎందుకంటే అమృతవేళ రోజంతటికీ ఆది సమయం. ఏ పిల్లలైతే ఆది సమయములో తండ్రి స్నేహమును, ప్రేమను మనసులో ధారణ చేస్తారో వారిని ఏ ఇతరుల స్నేహము ఆకర్షించదు. ఎందుకనగా వారి హృదయంలో పరమాత్మ స్నేహం నిండి ఉంటుంది. ఒకవేళ మీ స్థితి అనుసారము హృదయంలో పూర్తిగా నింపుకోకుంటే, స్నేహము ధారణ చెయ్యకుంటే, కొద్దిగా ఖాళీగా ఉండినా, హృదయములో జాగా ఉండినందున మాయ భిన్న-భిన్న రూపాలతో అనేక స్నేహాలు-వ్యక్తులు, వైభవాలు రెండు రూపాలతో స్నేహంలో ఆకర్షించుకుంటాయి.

ఇ) చాలామంది పిల్లలు బాప్‌దాదాతో "మా వద్దకు ఇంకా మాయ ఎందుకు వస్తున్నది?" అని అడుగుతారు. మాస్టర్ సర్వశక్తివంతులుగా అయినప్పుడు మాయ వచ్చే ప్రశ్నే లేదు. కాని కారణమేమంటే ఆదికాలమైన అమృతవేళలో తమ హృదయములో పరమాత్మ స్నేహమును సంపూర్ణ రూపములో ధారణ చెయ్యరు. ఏదైనా వస్తువు నిండుగా లేకుండా ఎక్కడైనా ఖాళీ ఉంటే అది తొణుకుతూ ఉంటుంది కదా! కూర్చుంటారు, లేస్తారు కూడా, లక్ష్యము కూడా ఉంది, ఒక్క తండ్రి తప్ప మరెవ్వరూ లేరని కూడా చెప్తారు. ఈ మాటలు మనస్ఫూర్తిగా అంటారా లేక పై పైన నోటి ద్వారా అంటారా? అయితే మనసులో ఇతర ఆకర్షణలకు కారణమేమి? తప్పకుండా ఎక్కడో వ్యక్తి లేక వైభవాల వైపు స్నేహము పోతూ ఉంది. అందుకే అవి ఆకర్షిస్తాయి. హృదయము పరమాత్మ ప్రేమతో పూర్తిగా నిండలేదని అర్థమవుతుంది.

ఈ) అమృతవేళ సమయాన్ని బాప్‌దాదా విశేషంగా బ్రాహ్మణ పిల్లల కొరకు కేటాయించారు. ఎందుకంటే విశేషంగా బాప్‌దాదా ప్రతి పుత్రుని విశేషతను, సేవను, గుణమును సదా గుర్తు తెచ్చుకుంటారు. ఇంకేమి చేస్తారు? ప్రతి పుత్రుని విశేషతను, గుణమును, సేవను విశేష వరదానముతో అవినాశిగా చేస్తారు. అమృతవేళలో దేనిని ప్రాప్తి చేసుకోవాలనుకుంటే దానిని ప్రాప్తి చేసుకోగలరు. ఈ సమయాన్ని బాప్‌దాదా విశేషంగా పిల్లల కొరకు రిజర్వ్ చేసి ఉంచారు. ఎలాగైతే ఒక వ్యక్తి తన కుటుంబము కొరకు ప్రత్యేకంగా సమయాన్ని రిజర్వ్ చేసి ఉంచుతారో అలా బాప్‌దాదా అమృతవేళను పిల్లల కొరకు ఉంచారు. తర్వాత ప్రపంచములోని ఇతర ఆత్మలకు కాని పిల్లలకు మొదట ఛాన్స్ ఇస్తారు.

### 2.2 ప్రతిరోజూ అమృతవేళలో బాప్‌దాదా పిల్లల మాలను జపిస్తారు

పిల్లలు త్యాగం చేయు ధైర్యమును చూసి, తపస్సు చేయాలనే ఉత్సాహమును చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తారు. తండ్రిని భక్తులు మహిమ చేస్తారు, కాని పిల్లలను తండ్రే మహిమ చేస్తారు.

మీరు ఎన్ని జన్మలు మాలను స్మరణ చేశారు? ఇప్పుడు తండ్రి అందుకు రిటర్న్‌గా పిల్లల మాలను స్మరణ చేస్తారు. ఏ సమయంలో తండ్రి పిల్లల మాలను స్మరణ చేస్తారు?(అమృతవేళలో). ఏ సమయంలో తండ్రి మీ మాలను స్మరణ చేస్తారో ఆ సమయంలో మీరు నిద్రపోవటం లేదు కదా. శక్తులు నిదురించే వారిని మేల్కొలిపేవారు కనుక స్వయం ఎలా నిదురపోతారు?

ఆ) బాప్‌దాదా సదా అమృతవేళ నుండి పిల్లల మాలను స్మరణ చేయుట ప్రారంభిస్తారు. ప్రతి రత్నము లేక మణి యొక్క విశేషతను గమనిస్తారు. కనుక అమృతవేళ సులభంగా స్వయం మీ అంతకు మీరే చెక్ చేసుకోవచ్చు. స్మృతి శక్తితో, సంబంధము శక్తితో స్పష్టంగా ఆత్మిక టీ.విలో ఏ నంబరులో మిమ్ములను స్మరణ చేస్తున్నారో చూసుకోవచ్చు. అయితే అందుకు విశేషంగా మీ బుద్ధి లైను చాలా క్లియర్‌గా ఉండాలి. లేకుంటే స్పష్టంగా చూడలేరు. ఇప్పుడు సమయము సమీపంగా ఉన్నందున స్వయాన్ని తండ్రి సమానంగా అనగా సమానత ద్వారా సమీపంగా తీసుకురండి. సంకల్పము, మాట, కర్మ, సంస్కారము, సేవ అన్నిటిలో తండ్రి సమానంగా అగుట అనగా సమీపంగా వచ్చుట.

ఇ) ఈ రోజు అమృతవేళలో బాప్‌దాదా సర్వ బ్రాహ్మణ పిల్లల నుండి సదా సంతుష్టత ద్వారా స్వయం సదా సంతుష్టంగా ఉంటూ ఇతరులకు కూడా తమ దృష్టి, వృత్తి, కృతి(కర్మల) ద్వారా సదా సంతుష్టపరుస్తున్న విశేష ఆత్మలను ప్రత్యేకంగా చూస్తున్నారు(ఏరుతున్నారు). కనుక ఈ రోజు ఇటువంటి సంతుష్టమణుల మాలను అనగా సదా సంకల్పములో, మాటలో, సంబంధ-సంపర్కములో ఉన్న సంగఠనలో, కర్మలో సంతుష్టత యొక్క బంగారు పుష్పాలను బాప్‌దాదా ద్వారా తమ పై కురిపించుకున్న అనుభవమును చేస్తూ సర్వుల పట్ల సంతుష్టత యొక్క బంగారు పుష్పాల వర్షమును సదా కురిపిస్తూ ఉంటారు. ఇటువంటి సంతుష్ట ఆత్మలు నలువైపుల నుండి ఎవరో ఒకరు కనిపించారు. అటువంటి ఆత్మల మాలను కూరుస్తున్నారు. పెద్ద మాల తయారు కాలేదు. చిన్న మాల తయారయ్యింది. బాప్‌దాదా పదే పదే సంతుష్టమణుల మాలను చూచి హర్షిస్తున్నారు. ఎందుకంటే ఇటువంటి సంతుష్టమణులే బాప్‌దాదా కంఠహారంగా అవుతారు, రాజ్య అధికారులుగా అవుతారు. అంతేకాక భక్తులు స్మరించు మాలగా అవుతారు.

## 2.3 అమృతవేళలో బ్రహ్మాబాబా యొక్క విశేష పాత్ర

ఎలాగైతే తల్లి తన పిల్లల కొరకు ఛత్రఛాయగా ఉంటుందో అలా అమృతవేళ నుండి బ్రహ్మా తల్లి నలువైపులా ఉన్న పిల్లలందరి పాలన చేస్తూ ఉంటారు. సాకారంలో పిల్లలు నిమిత్తముగా ఉన్నా, భాగ్యవిధాత బ్రహ్మా తల్లి ప్రతి పుత్రుని భాగ్యమును చూస్తూ పిల్లలకు విశేషంగా శక్తి, ధైర్యము, ఉమంగ-ఉత్సాహములతో పాలన చేస్తూ ఉంటారు. శివబాబా జతలో ఉండనే ఉంటారు కానీ బ్రహ్మకు విశేషంగా పాలన చేయు పాత్ర ఉంది. ఎలాగైతే ఇక్కడ కూడా నియమ ప్రమాణంగా ప్రతిరోజు భోజనముతో, విశేషమైన వస్తువులతో గౌరవిస్తారో, అదనంగా ఇస్తారో అలా బ్రహ్మా తల్లికి

కూడా పిల్లలంటే విశేష స్నేహముంది. బ్రహ్మా తల్లి వతనంలో కూడా పిల్లల సందడి లేకుండా ఉండలేరు. ఆత్మిక మమత ఉంది కనుక సూక్ష్మ స్నేహము యొక్క ఆహ్వానము ద్వారా పిల్లల స్పెషల్ గ్రూపును ఎమర్జ్ చేస్తారు. ఎలాగైతే సాకారములో ప్రతి గ్రూపును విశేష స్నేహ స్వరూపంలో తమ హస్తాలతో తినిపించేవారు, ఆహ్లాదపరచేవారు - ఇది గుర్తుంది కదా. ఇదే స్నేహ సంస్కారము. ఇప్పుడు కూడా ప్రాక్టికల్‌గా నడుస్తూ ఉంది. ఇందులో పిల్లలు కేవలం తండ్రి సమానంగా ఆకారి స్వరూపధారులై అనుభవం చెయ్యాల్సి వస్తుంది. అమృతవేళలో బ్రహ్మా తల్లి రండి పిల్లలూ, రండి పిల్లలూ! అంటూ విశేషంగా శక్తులనే ఆహారమును పిల్లలకు తినిపిస్తారు. ఎలాగైతే అక్కడ (సాకారములో) నెయ్యి తాగించి వ్యాయామము కూడా చేయించేవారు కదా అలా వతనంలో నెయ్యి తినిపిస్తారు అనగా సూక్ష్మ శక్తులనిచ్చే వస్తువులనిచ్చి అభ్యాసము అనే వ్యాయామము కూడా చేయిస్తారు. బుద్ధి బలము ద్వారా విహారము కూడా చేయిస్తారు. ఇప్పటికిప్పుడే పరంధామము, ఇప్పటికిప్పుడే సూక్ష్మవతనము, ఇప్పటికిప్పుడే సాకార సృష్టిలోని బ్రాహ్మణ జీవితము. మూడు లోకాలలో పరుగు తీయించి రేస్ చేయిస్తారు. వాటిని విశేషంగా జీవితంలో నింపుకోవాలి. కనుక బ్రహ్మా తల్లి ఏం చేస్తారో విన్నారా?

### 2.4 అమృతవేళలో బాబా తన పిల్లలను రోజతటికి తయారు చేస్తారు

మొత్తం రోజంతటికి బాబా పిల్లలను తయారు చేస్తారు. అమృతవేళ విశేషంగా పాలన చేయు సమయము. ఎలాగైతే తల్లి-దండ్రులు పిల్లలను ఉదయమే తయారు చేస్తారో, స్నానాదికాలు చేయించి, ఇప్పుడు రోజంతా తినండి, తాగండి, చదవండి అని చెప్తారో అలా బాప్‌దాదా కూడా అమృతవేళలో ఈ పాలననిస్తారు. అనగా రోజంతటికి కావలసిన శక్తిని నింపుతారు. కనుక ఇది విశేషంగా పాలన చేయు సమయము.

### 2.5 అమృతవేళలో పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతారు, శుభ దినాలు రానున్నాయని ధైర్యమును, ఓదార్పును కూడా ఇస్తారు

బాప్‌దాదా సదా స్నేహీ పిల్లలకు అమృతవేళలో వాహ్ నా పిల్లలూ! వాహ్! అని పాట పాడ్తారు. పాట వినిపిస్తూ ఉందా!!! ఈ రోజు అమృతవేళ నుండి స్నేహీ పిల్లలు స్నేహముతో పాడిన పాటలు, సమాన పిల్లలు మిలనము చేయు పాటలు, సంపర్కములో ఉండు పిల్లలు ఉమంగములో వచ్చు ఉత్సాహభరిత శబ్దాలు, బంధనములో ఉన్న పిల్లలు చేయు స్నేహముతో నిండిన ఫిర్యాదులు, చాలామంది పిల్లల స్నేహపుష్పాలు బాప్‌దాదా వద్దకు వచ్చాయి. దేశ-విదేశ పిల్లల సమర్థ సంకల్పాల శ్రేష్ఠ ప్రతిజ్ఞలు అన్నియూ బాప్‌దాదా వద్దకు వచ్చాయి. బాప్‌దాదా పిల్లలందరికీ స్నేహ సంకల్పాలు మరియు సమర్థ సంకల్పాలకు బదులు ఇస్తున్నారు - "సదా బాప్‌దాదాకు స్నేహీ భవ", "సదా సమర్థ సమాన్ భవ", "సదా ఉమంగ - ఉత్సాహములతో సమీప భవ", "లగ్నము యొక్క అగ్ని ద్వారా

బంధనముక్త్ స్వతంత్ర ఆత్మ భవ". పిల్లల సత్యమైన స్నేహము యొక్క హృదయములో నుండి వచ్చు శబ్దాలు కుంభకర్ణ ఆత్మలను తప్పక మేల్కొల్పుతాయి. స్వయం ప్రభువు స్నేహమనే బంధనములో బంధింపబడ్తారు. బాప్‌దాదా విశేష బంధనములో ఉండు పిల్లలకు శుభప్రదమైన రోజులు వస్తాయని హృదయపూర్వక ఓదార్పును, ధైర్యమును ఇస్తున్నారు.